విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 14, ఏప్రిల్ 2023

జిల్లాలోకి ప్రవేశించిన యువగళం - నారా లోకేష్‌కు ఘనస్వాగతం

విశాలాంధ్ర- ప్యాపిలి : ప్యాపిలి మండలం డి.రంగాపురం వద్ద జిల్లా తెదేపా నాయకుల ఘన స్వాగతం అడుగడుగునా జననీరాజనం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గురువారం నంద్యాల జిల్లాలోకి ప్రవేశించింది. జిల్లా సరిహద్దు ప్రాంతమైన ప్యాపిలి మండలం డి. రంగాపురం వద్ద అనంతపురం జిల్లా నుంచి నంద్యాల జిల్లాలోకి ప్రవేశించింది. డోన్ నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ధర్మారం సుబ్బారెడ్డి తో పాటు ఉమ్మడి కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు గౌరు వెంకటరెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి, కోట్ల దంపతులు, భూమా అఖిలప్రియ,కేఈ శ్యాంబాబు తదితరులు నారా లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. డి.రంగాపురం, నల్లమేకలపల్లి, జక్కసానికుంట్ల, పీఆర్ పల్లి మీదుగా పాదయాత్ర గుడిపాడుకు చేరుకుంది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన తెదేపా నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో అడుగడుగునా నీరాజనం పలికారు. భారీగా వచ్చిన వాహనాలతో రోడ్లు కిక్కిరిసాయి. ప్రజలకు అభివాదం చేస్తూ లోకేష్ ముందుకు సాగారు. పాదయాత్రలో భాగంగా జక్కసనికుంట్ల వద్ద దళితులలో ముఖాముఖిలో లోకేష్ పాల్గొన్నారు. వైకాపాను ఇంటికి పంపి తెదేపాను అధికారంలోకి తెచ్చుకునేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెదేపా అధికారంలోకి రావడం తథ్యమన్నారు.

పదోన్నతులను క్రమబద్ధీకరించండి

విశాలాంధ్ర - నంద్యాల : పదోన్నతులను క్రమబద్ధీకరించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు అజాం బేగ్ డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా ఎస్టీయు కార్యాలయం నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత కారణంగా ఆగమేఘాల మీద సీనియర్ ఎస్టి ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ద్వారా ఫిబ్రవరిలో పదోన్నతులు కల్పించారని, అందరూ పదోన్నతులని భావించి తిరస్కరించే అవకాశం లేనందున సుదూర ప్రాంతాలు అయినప్పటికీ అంగీకరించి వెళ్లడం జరిగిందన్నారు. అందులోని ఉత్తర్వుల్లో అదనంగా 2500 అలవెన్స్ చెల్లిస్తామని పేర్కొన్నారు కానీ ఇంతవరకు ఎలాంటి అదనపు అలవెన్సులు చెల్లించలేదన్నారు. ఇచ్చిన ప్రమోషన్ ఉత్తర్వుల్లో పని సర్దుబాటు అని ఉండడంతో చాలామంది ఉపాధ్యాయులు ఇవి నిజంగా పదోన్నతులా లేక పని సర్దుబాటో తెలియక ఆందోళన చెందుతున్నారన్నారు. కనుక కోర్టు కేసులను పరిష్కరించి ఫిబ్రవరిలో ఇచ్చిన పదోన్నతులను క్రమబద్ధీకరించవలసిందిగా ఎస్టియు జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి, జిల్లా మాజీ నాయకులు శివశంకర్ పాల్గొన్నారు.

ప్రజలకు ఓ ప్రత్యేక భరోసా

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబానికి నవరత్న సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ముంగిట నిలిచిందని ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 6, వార్డు13 వార్డు 16వ వార్డు 19 వార్డుల లో ఈ రాష్ట్రానికి జగనే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి సిఎం జగన్ స్టిక్కర్లను గృహ సారథులు కన్వీనర్లు వార్డు కౌన్సిలర్లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎం ఏ రషీద్ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో 24 వార్డుల పరిధిలో ఈ రాష్ట్రానికి జగనే మా భవిష్యత్తు అంటూ ప్రతి ఇంటి తలుపు తట్టి జగనన్నను గుర్తించుకునే విధంగా వైసిపి ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలకు ఓ ప్రత్యేక భరోసా కల్పించి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిన నేతగా సిఎం ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ముర్తు జాబీ, కలిముల్లా, మోమిన్, వహీద్, శాలి ఫైల్ మాన్, కుతూష్, కన్వీనర్లు చంద్ర ముర్తు, జావలి తదితరులు పాల్గొన్నారు.

పూలే విగ్రహావిష్కరణకు తరలిరండి

విశాలాంధ్ర - వెలుగోడు : ఈ నెల 16వ తేదీ మండల కేంద్రమైన పాములపాడు నందు ఉదయం 10 గంటలకు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణకు ప్రజా ప్రతినిధులు , పలు సంఘాల నాయకులు హాజరు కావాలని జాతీయ బీసీ సంఘము రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్ కోరారు. ఈ మేరకు వెలుగోడు పట్టణంలో గురువారం కరపత్రాలు పంచడం జరిగింది. లిటిల్ ఏంజిల్స్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎం.ఎఫ్.ఇమ్మనియేల్ , ఎంపీపీ లాలం రమేష్ , సర్పంచ్ జయపాల్ ,బీసీ.నాయకులు గోవిందు , జడ్పీటీసీ తనయుడు శంషీర్ ఆలీ రైతు సంఘము అధ్యక్షుడు రమణ , జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ రత్న స్వామి, గిరిజన సంఘము నాయకులు నగేష్ నాయక్ తదితరులను కలసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.సి.నాయకులు నాగేశ్వరరావు, శివుడు , ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నంద్యాల ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. గురువారం నంద్యాల మండలంలోని కానాల గ్రామంలో 91వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా నంద్యాల శాసనసభ్యులు రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడప తిరుగుతూ కరపత్రాలను అందించారు.అలాగే గ్రామ సమస్యలను తెలుసుకొని వాటిని అక్కడే ఉన్న అధికారులతో సమస్యను పరిష్కరించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ శేఖర్ రెడ్డి జగదీష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, పీఏసీఎస్ సర్పంచ్ పిడి బావమ్మ , ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి ఎంపిటిసి 1 జమృద్ధి, 2 సిరిగిరి రంగారావు,బొజ్జ అంజి,విశ్వనాథ్, వైఎస్ఆర్సిపి నాయకులు ఆలూరయ్య, వెంకటరామిరెడ్డి, నారాయణరెడ్డి, ప్రసాదు, ముక్కు తిరుపతిరెడ్డి,ఫరూక్, హుసేని పిడి,గ్రామ వైసీపీ నాయకులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు...ఒకరు మృతి

విశాలాంధ్ర - పాణ్యం : పాణ్యం మండలం 40వ నెంబర్ జాతీయ రహదారిపై ఎస్ ఆర్ బి సి ప్రధాన కాలువ వంతెన వద్ద వెనకవైపు నుండి ట్రాక్టర్ను బలంగా కారు ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రమాదంలో కారు యజమాని బాలరాజు(30) మృతి చెందాడు. గురువారం తెల్లవారుజామున 5గంటలకు హైదరాబాద్ నుండి తిరుపతి వెళుతున్న షోరూం కారు ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను అతివేగంతో అదుపుతప్పి ఢీకొనడంతో కారు ఎడమవైపున ఉన్న బాలరాజు (36) మృతి చెందాడు. వేగం ధాటికి ట్రాక్టర్ ట్రాలీ తిరిగి పడింది కారు డివైడర్ పై కీ చేరింది.కారు డ్రైవరు నిజాంపురం వినీత్, సుద్ధగొని ప్రేమ్, గొల్లపల్లి అభిలాష్, ట్రాక్టర్ డ్రైవర్ మధులను చికిత్స నిమిత్తం శాంతిరాం వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సుధాకర్ రెడ్డి హైవే పెట్రోల్ వాహనము హెడ్ కానిస్టేబుల్, నేషనల్ హైవే టోల్గేట్ సిబ్బంది, సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. కారులో ఉన్న నలుగురు మిత్రు లు సంగారెడ్డి హైదరాబాదుకు చెందినవారు. క్రిష్ణగిరి మండలం, గ్రామం నుండి మహానంది మండలం సీతారామపురంలో వరిగడ్డి కోసం వెళ్తున్న ట్రాక్టర్‌ను కారు బలంగా ఢీకొన్నది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంతంగా పరీక్షలు

విశాలాంధ్ర - వెలుగోడు : పదవ తరగతి పరీక్షా కేంద్రాలలోకి ఈ ఏడాది సెల్ ఫోన్ నిషేధించడం వల్ల పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర పరీక్షల పరిశీలకులు నరసింహారావు తెలిపారు. ఆయన గురువారం వెలుగోడు పట్టణంలో ని మూడు పరీక్షా కేంద్రాలను డిపోల్ జిల్లా పరిషత్ ,మోడల్ పాఠశాల లను తనిఖీ చేశారు. కర్నూల్, నంద్యాల ఉమ్మడి జిల్లాలో పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగలేదని ,నంద్యాల ఓపెన్ స్కూల్ లో మాత్రం ఒక విద్యార్థి బదులు మరో విద్యార్థి పరీక్ష వ్రాస్తూ దొరకడం జరిగిందని అన్నారు. తక్కువ శాతం ఉత్తీర్ణత వచ్చినా,విద్యార్థుల లో ఉన్న నిజమైన ప్రతిభ తెలుస్తుందని చెప్పారు. ఎం.ఇ.ఓ బ్రహ్మం నాయక్ పాల్గొన్నారు.

అడవులకు నిప్పు పెట్టి వన్య ప్రాణులకు హాని తల పెట్టవద్దు

విశాలాంధ్ర - రుద్రవరం : చలమ రేంజ్ పరిధిలోని నల్లమల అడవులకు నిప్పు పెట్టరాదని అలాగే వేసవికాలం దాహం కోసం పంట పొలాల దగ్గరకు వచ్చే వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని చలమరేంజ్ అధికారి ఈశ్వరయ్య తెలిపారు. గురువారం నంద్యాలలోని చలమ ఫారెస్ట్ కార్యాలయంలో రుద్రవరం మండలంలోని శ్రీరంగాపురం, డి కొట్టాల, మహానంది మండలంలోని గాజులపల్లి, గ్రామాలకు చెందిన రైతులకు అడవుల సంరక్షణ వన్యప్రాణులను ఎలా కాపాడుకోవాలి, అడవులకు నిప్పు పెట్టడం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నల్లమల అడవుల్లో సంచరించే వన్య ప్రాణులకు నీరు దొరకక అటవీ ప్రాంత సమీపంలో రైతులు పంట పొలాలకు ఉపయోగించే నీటి కోసము వస్తూ ఉంటాయన్నారు. రైతులు అలా వచ్చే జంతువులకు ఉచ్చులు వేయడం, వేటాడము లాంటివి చేయకుండా వన్యప్రాణులకు హనీ తలపెట్ట వద్దన్నారు. రైతులు,బాటసారులు, అటవీ ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడ నిప్పు వేయకుండా అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పెద్ద కంబలూరు ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాసులు, సెక్షన్ ఆఫీసర్ ఎల్లమ్మ, బీట్ ఆఫీసర్లు నాగప్ప, రామేశ్వరి పలువురు రైతులు పాల్గొన్నారు.

ముగ్గురు ఉపాధ్యాయుల నియామకం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలో ఖాళీగా ఉన్న మూడు పాఠశాలలకు 1998 డీఎస్సీలో అర్హత పొందిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో గురువారం బాధ్యతలు స్వీకరించారు. సర్వాయిపల్లె ప్రాథమిక పాఠశాల స్పెషల్ కు సుదర్శనరెడ్డి, ఆర్.పాంపల్లె, అల్లూరు ప్రాథమికోన్నత పాఠశాలలకు చిన్ననర్సిరెడ్డి, అబ్దుల్ రజాక్ లు ఎంఈఓ అనురాధ విధుల్లో చేరినట్లు తెలిపారు.

పాదయాత్రలో మాజీమంత్రి అఖిలప్రియ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : టిడిపి పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవ రామ్ తదితరులు పాల్గొన్నారు. గురువారం ప్యాపిలి మండలంలోని ప్రవేశించిన యువ గళం పాదయాత్రకు ఆళ్లగడ్డ నుంచి 15 వాహనాలలో వెళ్లి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర - నంద్యాల : రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. స్థానిక హైదర్ హాస్పిటల్లో ముందుగా రోజా ఉపవాస విరమణ ప్రార్థనల అనంతరం మగ్ రిబ్ నమాజ్ నిర్వహించి తదుపరి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ షబ్నం దంపతుల నిర్వహణలో వైద్య బృందం బాబన్, అహ్మద్ హుస్సేన్, మహమ్మద్ రఫీ,జహంగీర్ బాషా, మహబూబ్ బాషా, హోషం, మహమ్మద్, సోహెల్ ఖలీల్, అరిఫా భాను, షర్మిల, చరిస్మా, జాస్మిన్, ఫాతిమా, సలిమున్నీసా, షబ్బీర్, రుహల్లా, షాఆలం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో నంద్యాల పట్టణంలోని వైద్యులు కుటుంబాలతో సహా అధిక సంఖ్యలో హాజరయ్యారు. . ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు సహదేవుడు, మధుసూదనరావు, మధుసూదన రెడ్డి, విజయభాస్కర రెడ్డి, అనిల్ కుమార్, చంద్రశేఖర్, పనిల్ కుమార్, వినోద్ ,హరినాథ్ రెడ్డి, వసుధ నాగమణి, నర్మదా, మాధవి అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు మట్టి పరీక్ష చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని 1 వ రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్ సన్నద్ధమయ్యే అన్నదాతలకు మట్టి నమూనాల వల్ల కలిగే ఉపయోగాలను వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, టెక్నికల్ ఏ ఓ నాగేంద్ర ప్రసాద్, అధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. మండల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్ర ఇన్చార్జిలు మట్టి నమూనాలు సేకరించే, వాటిని పరీక్షించే విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సాగు భూముల్లో ప్రధాన పోషకాలు అయినా నత్రజని భాస్వరం పొటాష్ మరియు ద్వితీయ పోషకాలైన కాల్షియం సల్ఫర్ మెగ్నీషియం అలాగే సూక్ష్మ ధాతువు లైన జింక్ బోరాన్ మాంగనీస్ ఐరన్ మాంగనీస్ కాపర్ మాల్బిడినం క్లోరిన్ మొదలైన వాటి ఆవశ్యకత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అని తెలియజేయడం వ్యవసాయ విస్తరణ అధికారు లు ఎంపీఈవోలు రైతు భరోసా కేంద్రీ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : గ్రామాల్లో ఉన్న ప్రతి రైతు మట్టి పరీక్ష చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని ఏవో కిషోర్ రెడ్డి సూచించారు.. గురువారం ఓబులంపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతు భరోసా కేంద్రం సిబ్బందికి మట్టి నమూనాలు సేకరించే విధానం మరియు వాటిని పరీక్షించే విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మట్టి పరీక్ష ఆధారంగానే భూముల పోషకాల నిల్వ శాతము మరియు నేల యొక్క ఆరోగ్య స్థితి తెలుసుకోవచ్చని తెలిపారు. మట్టి నమూనా ఏ విధంగా తీయాలి మరియు మట్టి నమూనాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మట్టి పరీక్ష చేసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎంపీఈవోలు, రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

చాగలమర్రి : గ్రామాల్లో రైతులు భూమి సారవంతంగా ఉందా లేదా ఏదైనా లోపం ఉందా అన్న విషయాన్ని భూసార పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చని, భూసార పరీక్షల ఆధారంగా తెలుస్తుందని వ్యవసాయ అధికారి రంగనేతాజి తెలియజేశారు. మండలంలోని ముత్యాలపాడు. గ్రామంలో భూసార పరీక్ష శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. రైతులు, వ్యవసాయ సిబ్బందికి సలహాలూ, సూచన లిచ్చారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వీఏఏలు పాల్గొన్నారు.

అవుకు : మండలంలోని అన్ని సచివాలయాల వ్యవసాయ సహాయకులకు పట్టణంలోని రైతు భరోసా కేంద్రంలో భూసార పరీక్షలపై వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో మండలం లో అన్ని గ్రామాలలో రైతుల పొలాల నుండి మట్టి నమూనాలను సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. భూసార పరీక్షల వల్ల కలిగే లాభాలను ,అదే విధంగా భూసార పరీక్ష కొరకు మట్టి నమూనాను సేకరించే విధానాన్ని వ్యవసాయ శాఖ సిబ్బందికి వివరించారు. అన్ని గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించాలని రైతుభరోసా కేంద్ర సిబ్బందికి వ్యవసాయ అధికారి గారు సూచించారు. అన్ని గ్రామాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

14 నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని అగ్నిమాపక దళ కేంద్రం పరిధిలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వీరారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆకస్మికంగా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు చేపట్టవలసిన చర్యలపై తమ సిబ్బంది అవగాహన నిర్వహించడంజరుగుతుందన్నారు. వారం రోజులపాటు వివిధ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

యువగళం పాదయాత్రకు తరలివెళ్లిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అనంతపురం జిల్లా నుండి ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలికేందు కు కొలిమిగుండ్ల మండలం నుండి టిడిపి నాయకులు గురువారం భారీగా తరలి వెళ్లారు. బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ మూలే రామేశ్వర్ రెడ్డి,కోటపాడు శివరామిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం డి రంగాపురం వద్ద అనంతపురం జిల్లా నుండి నంద్యాల జిల్లాలోకి పాదయాత్ర ప్రవేశిస్తున్న సందర్భంగా 70 వాహనాలలో తరలి వెళ్లి ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, మూలె రామేశ్వర్ రెడ్డి,ఎ హుస్సేన్ రెడ్డి, నంద్యాల ప్రసాద్, కృష్ణ రంగారెడ్డి తదితర నాయకులులోకేష్‌తో అడుగులో అడుగు వేసి నడిచారు.

16న ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర - బనగానపల్లి : పవిత్ర ఉపవాసాల మాసం రంజాన్ సందర్భంగా ఈనెల 16వ తేదీన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి. గురువారం నాడు పట్టణంలోని మసీదులలో మౌజన్ ఫేషిమం అలాగే మత గురువు సయ్యద్ అబ్దాల్ సాహెబ్ కలిసి తాను ఇస్తున్న ఇఫ్తార్ విందు ఆతిథ్యాన్ని స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్తర్ జాహీద్ హుస్సేన్ డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, సైకిల్ షాప్ మహబూబ్ వలి పాల్గొన్నారు.

టెక్నికల్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : డ్రోన్స్ పైలట్ టెక్నికల్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉపాధి కల్పిస్తున్నామని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సి. హెచ్.చలం రెడ్డి,వైసీపీ సీనియర్ నాయకుడు బాబుల్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం స్థానిక పూర్వ శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో డ్రోన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఏపీ స్కిల్ డేవలప్మెంట్ సంయుక్తంగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని చదువు మధ్యలో మానేసిన విద్యార్థులు,ఉన్నత చదువులు చదువుకోలేని పేద విద్యార్థులకు టెక్నికల్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తే, వారు భవిష్యత్‌కు ఢోకా ఉండదని భావించి, డ్రోన్స్ శిక్షణను ప్రారంభించారని, అందులో భాగంగానే 45 రోజుల పాటు డ్రోన్స్ శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది విద్యార్థులకు నేడు సెంచూరియన్ గ్రామ్ తరంగ్ ఈ క్లూజివ్ డేవలప్మెంట్ సిరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ-విశాఖపట్నం వారు ఇంటర్వ్యూ నిర్వహించి, ఎంపికైన వారికి నెలకు దాదాపుగా రూ.17 వేల రూపాయల వరకు వేతనంతో, ఉచిత వసతులతో ఉద్యోగాలు లభించడం అభినందనీయమన్నారు.ఈ ఇంటర్వ్యూల ప్రారంభోత్సవంలో మంత్రి బుగ్గన పర్సనల్ సెక్రెటరీ శ్రీనివాస రెడ్డి, స్కిల్ డేవలప్మెంట్ సుశీల్ కుమార్,డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, నిర్వహణ సంస్థ అధికారి ఎస్. కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా కనబరిచిన విద్యార్థులు

విశాలాంధ్ర- నందికొట్కూరు : పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఒలంపియాడ్స్ పోటీలలో తమ ప్రతిభా చాటి విజయం సాధించారని గురువారం పాఠశాల ఏజీఎం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే మంచి మార్కులు వస్తాయని కాబట్టి విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలనారు. అనంతరం ఆయన ప్రతిభా చాటిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ చౌదరి, ప్రిన్సిపల్ దీప, మహేశ్వరావు, ఒలంపియాడ్ ఇన్చార్జి యూసఫ్, ప్రైమరీ ఇన్చార్జి అశ్విని, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆడిటోరియం ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదామా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ నుండి 70లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆడిటోరియంను కళాశాల ప్రిన్సిపల్ డా.శశికళ ఆధ్వర్యంలో ఆ సంస్థ సిఇఓ షాహిఓజ్ ఖాన్‌తో కలసి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఏంతో ఘన చరిత్ర కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవసరమైన ఆడిటోరియం నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా అదామా ఇండియ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ వారి ఆర్థిక సహకారంతో నిర్మించడం అభినందనీయమన్నారు. కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, కమిషనర్ రవిచంద్ర రెడ్డి, డా. రామలింగ రెడ్డి, డా. రవికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శైలజ రాణి, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

లోకేష్‌కు స్వాగతం పలికిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - నంద్యాల : టిడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించిన సందర్భంగా ప్యాపిలి మండలం డి.రంగాపురం గ్రామంలో జిల్లా నాయకులతో కలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.ఎమ్.డి ఫరూక్ అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో యువగళం పాదయాత్రను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రహదారుల మరమ్మతులు చేపట్టాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మంత్రాలయం నియోజకవర్గంలో ప్రధాన రహదారులకు మరమ్మత్తులు చేపట్టే వాహనదారులు పడుతున్న ఇబ్బందులను అరికట్టా లని గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదోని కార్య నిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయం ముందు సీపీఐ, ఏఐవైఎఫ్ నాయకులు ఆందోళన చేపట్టి నిరసన తెలియ జేశారు. మంత్రాలయం ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు జాఫర్, రాజులు మాట్లాడుతూ పెద్దకడబూరు నుండి ఆదోని వరకు కమ్మలదిన్నే, పల్లిపాడు,చింతకుంట, కోసిగి మీదుగా హాల్వి వరకు బీటీ రోడ్డు పూర్తిగా పాడైపోయాయని ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. మరమ్మత్తుల కోసం ప్రభుత్వం నుండి నిధులు ఉన్నా అధికారులు నిర్లక్ష్యానికి గురవ ుతున్నారని,అధికారులకు పరాకాష్ట తప్పదని హెచ్చరించారు. రహదారు లలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఎందరో చనిపోతూ మరెందరో వికలాంగులు గాను జరిగిన

సంఘటనలో తరచుగా చూస్తే నే ఉన్నామన్నారు. గత రెండు నెలల నుంచి ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్రలు చేపట్టేన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినటు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రకటనలకు పరిమితం అవుతూ గొప్పలు చెప్పుకోవడం మానేసి ప్రధాన రహదారుల మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు.సీపీఐ తాలూకా కార్యదర్శి భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, నాయకులు తిక్కన్న, గిద్దయ్య, రామాంజనేయులు, డోలు హనుమంతు, నరసింహులు,గోపాలు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు, పొలాలు ఇవ్వడంలో ప్రభుత్వం దృష్టి సారించాలి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : అర్హులైన పేద ప్రజలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలనే లక్ష్యంలో భాగంగా మండల పరిధిలోని కుంకునూరు గ్రామ రెవెన్యూ పరిధిలో గల ప్రభుత్వ భూమి అయిన సర్వేనెంబర్ 591,592లో సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) ఆధ్వర్యంలో అర్హులైన పేదలతో కలిసి ఎర్రజెండాలు పాతి భూ ఆక్రమణ పోరాటం చేయడం జరిగిందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నబిరసూల్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సీపీఐ మండల కార్యదర్శి ఎమ్. నరసరావు లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సీపీఐ,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కుంకనూరు క్రాస్ రోడ్డు టర్నింగ్ పరిసర ప్రాంతంలో సర్వేనెంబర్ 591, 592లో గల ప్రభుత్వ పోరంబోకు భూమిలో అర్హులైన పేదలు ఎర్రజెండాలు పాతి స్థలాలు ఆక్రమించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇల్లు, ఇళ్ల స్థలాలు లేని అర్హులైన నిరుపేదలకు స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాల్సిన కనీస బాధ్యత మరచిన పాలక ప్రభుత్వాలపై పోరాటం దిశగా ఈ భూ అక్రమ పోరాటం నిర్వహించడం జరిగిందన్నారు. అర్హులైన పేదలకు, వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ స్థలాలు మరియు పొలాలు ఇవ్వడంలో ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వ అసైన్మెంట్ ల్యాండ్ నందు సాగులో ఉన్న పేదలకు డి పట్టాలు మంజూరు చేసి పూర్తి హక్కులు కల్పించాలన్నారు. ప్రభుత్వ భూముల నందు అనుభవంలో ఉన్న రైతులకు, వ్యవసాయ కూలీలకు అనుభవదారు హక్కు కింద పట్టాలు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. కుంకనూరు రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములను పేదలకు, అర్హులకే సర్వహక్కులు కేటాయించి పేదల సంక్షేమం కోరే ప్రభుత్వంగా

చెప్పుకుంటున్న పాలక ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చుకోవాలన్నారు. భూ ఆక్రమణ పోరాటంలో పాల్గొన్న అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయి ంచి పట్టాలు మంజూరు చేసి ఆదుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, కుంకనూరు టర్నింగ్ హమాలీ సంఘం, ప్రజాసంఘాల నాయకులు నెట్టేకల్, వెంకటేశ్వర్లు, శేఖర్, దస్తగిరి, గోపాల్, రమేష్, వెంకటేష్, నాగరాజు, జనార్ధన్, మహేష్, గంగన్న, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు

విశాలాంధ్ర - చిప్పగిరి : రైతుల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల

వద్దకే రైతు భరోసా కేంద్రాలను తీసుకురావడం జరిగింది. అధికారుల అలసత్వము లేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యము తెలియదు గాని ఎత్తు భరోసా కేంద్రాల నిర్మాణాలు మాత్రం ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు. ఇందులో భాగంగానే ఆలూరు నియోజకవర్గం లోని చిప్పగిరి మండలంనకు 9గ్రామ సచివాలయాలకు గాను తొమ్మిది రైతు భరోసా కేంద్రాలను మంజూరు చేయడం జరిగింది. ఈ రైతు భరోసా కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ గ్రామ సచివాలయాల్లో ఎలాంటి గదులు లేకపోవడం వల్ల గ్రామములోనే అద్దె భవనాలలో రైతు భరోసా కేంద్రాలను నిర్వర్తిస్తూ ఆ గ్రామాల రైతులకు సలహాలు, సూచనలతో పాటు ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుంది. అయితే కొన్ని గ్రామాలలో ఇంటి యజమానులకు అద్దె చెల్లించకపోవడంతో రైతు భరోసా కేంద్రాలకు తాళాలు వేసుకోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మంజూరైన రైతు భరోసా కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణ పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

టిడ్కో ఇంటి వద్దకే కరెంట్ మీటర్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక దిన్నెదేవరపాడు నందుగల టిడ్కోగృహ సముదాయం ఇళ్లకు గురువారం విద్యుత్ మేళ నిర్వహించి లబ్ధిదారులకు రూ. 425లకే కరెంటు మీటర్ ఆ శాఖ అధికారులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం. ఉమాపతి, కర్నూల్ టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రమేష్, కర్నూల్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై సుబ్బన్న సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టిడ్కో లబ్ధిదారుల సౌకర్యార్థం టిడ్కో ప్రాంగణం నుంచే కొత్త మీటర్లు జారీ చేశామన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో విద్యుత్ శాఖ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : ప్రతి రైతు తమ పొలాలలో మట్టిని కచ్చితంగా మూడు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకోవాలని

మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పోలకల్ గ్రామంలోని వీరపోగు రూతమ్మ అనే రైతు పొలం నందు భూసార పరీక్ష నమూనాలను గ్రామ వ్యవసాయ సహాయకుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా భూసార పరీక్షలను గురించి మండల వ్యవసాయ అధికారి పూర్తిగా వివరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు మూడు సంవత్సరములకు ఒకసారి మీ పొలాలలోని మట్టిని భూసార పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలని అన్నారు. అలాగే ఏప్రిల్, మరియు మే నెలలో ఈ పరీక్ష నమూనాలను సేకరించి మట్టి నమూనాలను ల్యాబ్ లకు పంపించాలి. పంపించిన తరువాత ప్రయోగశాలలో వచ్చిన ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగాన్ని దానికి అనుగుణంగా పోషకాలను అందిస్తే అధికదిగుబడి పొందవచ్చును అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మట్టి నమూనాలను ఏ విధంగా చేయాలో శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్య క్రమమునందు వ్యవసాయ అధికారితోపాటు గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఎంపీఈవోలు పాల్గొన్నారు.

గో సంరక్షణకు విరాళం

విశాలాంధ్ర - మంత్రాలయం : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి గో సంరక్షణ కోసం బెంగళూరుకు చెందినటువంటి అద్వైత లక్ష రూపాయలు విరాళ అంద చేశారు. వీరికి మఠం ప్రస్తుత పీఠాధిపతి ఫల పుష్ప మంత్రాక్షలు ఇచ్చి ఆశీర్వదించారు.

18న జిల్లా స్థాయి వ్యాస రచన,వకృత్వ పోటీలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని 18న వ్యాసరచన,వక్తృత్వ పోటీలను జిల్లా స్థాయిలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు లయన్స్ జిల్లా గవర్నర్స్ ప్రతినిధి లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో పర్యావరణ పరిరక్షణ అంశంపై వ్యాసరచన,వకృత్వ పోటీలు నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో 18న ఉదయం 9 గంటలకు నిర్వహించబడ తాయన్నారు. ఆసక్తిగలవారు 16వ తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు తమ పేర్లను 9396861308 సెల్ నెంబర్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.

KURNOOL MUNICIPAL CORPORATION
e-Procurement Notice

Tender Notice No.2-1 to 2-9/General Funds/EE&SE/Knl/23-24, dt.11-04-2023 (Short Tender) & Tender Notice No.2-10 to 2-13/General Funds/EE&SE/Knl/23-24, dt.11-04-2023 (Short Tender)

Name of the Scheme	General Funds (3 days Short Tender)	General Funds (7 days Short Tender)
No of works	09	04
Bid document download starting date	15/04/2023 at 5:30 P.M	15/04/2023 at 5:30 P.M
Bid document download end date	19/04/2023 at 4:00 P.M	24/04/2023 at 4:00 P.M
Last Date & Time for receipt of Bids	19/04/2023 at 4:00 P.M	24/04/2023 at 4:00 P.M
Commercial Bid Opening Date	19/04/2023 at 4:00 P.M	24/04/2023 at 4:00 P.M

Further details can be seen @ e procurement market place at www.tender.apeprocurement.gov.in A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For Contact 9849908497, 8008403996.

Sd/-A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool.

మతోన్మాద బిజేపిని ఇంటికి సాగనంపుదాం...దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - పత్తికొండ : ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకుందాం అని సీపీఐ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్‌లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఈనెల 14నుండి 30తేదీ వరకు సీపీఐ, సిపిఎం పార్టీలు తలపెట్టిన ప్రచార బేరి గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తుల ముందు మోకరిల్లి, దేశంలో ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టి వేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి పౌరుడు గొంతెత్తి నిలదీయ వలసిన సమయం ఆసన్నమైందని, దేశ సమైక్యత, సమగ్రత, రాజ్యాంగ విలువల పరిరక్షణ, ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో అభివృద్ధిని గాలికి వదిలి వేసిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు సీపీఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 14నుండి 30వ తేదీ వరకు తలపెట్టిన ప్రచార బేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ సీనియర్ నాయకులు పి.భీమ లింగప్ప, సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, తిమ్మయ్య, కారన్న, కారుమంచి, వామపక్ష ప్రజా సంఘాల నాయకులు రంగన్న, నెట్టికంటయ్య, మాదన్న, జౌహరాపురం కాశి, ఓబులేసు, వెంకటేశ్వర రెడ్డి, గోపాల్, సిద్దయ్య గౌడ్, సురేంద్ర పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు టౌన్ : దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతీ పౌరుడు గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలని, ప్రజావ్యతిరేక నిరంకుశ మతోన్మాద బీజేపీని ఇంటికి సాగనంపి, దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ, సీపీఎం నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయం వామపక్షాల సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార బేరీ పాదయాత్ర గొడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు పంపన గౌడు,జీ.రంగన్న సిపిఎం నాయకులు హనుమంతు, రాముడులు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14నుంచి 30 వరకు సీపీఐ - సీపీఎం ఆధ్వర్యంలో జరిగే ప్రచారభేరిని జయప్రదం చేయాలని కోరారు.దేశంలో రాష్ట్రంలో అలుము కుంటున్న చీకట్లనుండి బయటపడటానికి ప్రజానీకమే ఉవ్వెత్తున కదిలి ఉద్యమించాలని,అటువంటి మహోద్యమం నిర్మించడానికి వామపక్ష పార్టీలైన సీపీఐ, సీపీఎం ముందుకొస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చిన్నన్న, బజారి,సత్తన్న, సమీవుల్లా, రాజీవ్,తిమ్మా గురుడు, కాజా,మల్లికార్జున గౌడ్, హనుమంతు, దాదావలి, విజయ్, రవి, నరసింహులు, సుంకన్న,శ్రీను,ఖాదర్, ఖాసీం,రహీమ్,లచ్చప్ప, సిపిఎం నాయకులు అబ్దుల్లా, ఆంటోనీ,రాజు, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : ఈనెల 14 నుంచి గ్రామాల్లో నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు సూచించారు. గురువారం సీపీఐ కార్యాలయంలో మండల సహాయ కార్యదర్శి ఇవి. ఈరన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి హాజరై ప్రసంగించారు. కేంద్ర సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఆదేశాల మేరకు ఈనెల 14న అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి అక్కడ నుంచి పాదయాత్ర ప్రారంభించడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు గడప,గడపకు తిరుగుతూ కార్యక్రమాన్ని కొనసాగించాలని సిపిఐ పట్టణ మండల కార్యదర్శి సుదర్శన్,బసాపురం గోపాలకు తెలియ జేశారు. ఈ సమావేశంలో పాదయాత్ర రూట్ షెడ్యూలు విడుదల చేశారు. 15న బసాపురం,చిన్న హరివాణం,ఆనవాలు,మధిర 16న పెద్ద తుంబలం,

కుప్పగల్లు, బల్లెకల్,పాండవగల్ 17న దొడ్డనకేరి,కొత్తూరు,18న బసరకోడు,

ఆరెకల్లు,బైచిగేరి, విరిపాపురం, 19న నాగనాతనహళ్లి,దానాపురం, సంతకులూరు,పెద్ద హరివాణం, 20న కడితోట,జి.హెూసల్లి, కనేకల్ రూట్ మ్యాప్ ను నాయకులకు,కార్యకర్తలకు తెలియజేశారు.ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి నరసప్ప, రఘు సింగ్,రైతు సంఘం నాయకులు బీజీ ఎల్లప్ప, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి గోరకల్లు అంజిత్ గౌడ్, ఉరుకుందు,కరెంటు ఈరన్న, పుష్పరాజు,లింగన్న,తమ్మారెడ్డి, నాగభూషణం వివిధ గ్రామ శాఖ కార్యదర్శిలు, ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

ఎమ్మిగనూరు : దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని,ప్రతీ పౌరుడు గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలని,ప్రజావ్యతిరేక నిరంకుశ మతోన్మాద బీజేపీని ఇంటికి సాగనంపి,దేశాన్ని కాపాడుకుందాంమని కోరుతూ ఎమ్మిగనూరు పట్టణ సిపిఐ కార్యాలయం ముందు వామపక్షాల సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార బేరీ పాదయాత్ర గొడ పత్రికను విడుదల చేయడం జరిగిందని సిపిఐ నాయకులు పంపన గౌడు,జీ.రంగన్న సిపిఎం నాయకులు హనుమంతు,రాముడు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 30 వరకు సీపీఐ-సీపీఎం ఆధ్వర్యంలో జరిగే ప్రచారభేరిని జయప్రదం చేయాలని కోరారు.మోడీ అమిత్ షాల నాయకత్వంలో బిజెపి ఆర్ఎస్ఎస్ కూటమి అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండవలసిన ప్రజలమధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తోందన్నారు.మరోవైపు ఆదానీ-అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతోందన్న,బిజెపి నిరంకుశ విధానాలను ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా అణచివేస్తోందన్నారు.దేశంలోని అడవులను భూములను విద్యుత్తు ప్రాజెక్టులను గనులను కార్పొరేట్లకు అక్రమంగా కట్టబెడుతోందన్నారు.కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెంచి,ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇంతటి అన్యాయం ద్రోహం చేస్తున్నప్పటికి గట్టిగా నిలదీయలేని దౌర్భాగ్య స్థితిలోకి వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు.ఇటువంటి పరిస్తితుల్లో దేశంలో రాష్ట్రంలో అలుముకుంటున్న చీకట్లనుండి బయటపడటానికి ప్రజానీకమే ఉవ్వెత్తున కదిలి ఉద్యమించాలని,అటువంటి మహోద్యమం నిర్మించడానికి వామపక్ష పార్టీలైన సీపిఐ-సీసీఎం ముందుకొసున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లిసిపిఐ నాయకులు చిన్నన్న,బజారి,సత్తన్న, సమీవుల్లా, రాజీవ్,తిమ్మా గురుడు, కాజా,మల్లికార్జున గౌడ్, హనుమంతు, దాదావలి,విజయ్, రవి,నరసింహులు, సుంకన్న,శ్రీను,ఖాదర్, ఖాసీం,రహీమ్,లచ్చప్ప,సిపిఎం నాయకులు అబ్దుల్లా, ఆంటోనీ,రాజు,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు : రేపటి నుండి ఈనెల 30 వరకు సిపిఐ,సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార బేరి,పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ కోరారు.గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన సిపిఐ మండల కార్యదర్శి బి రాజు,పట్టణ సహాయ కార్యదర్శి మధు,జీప్ డ్రైవర్ వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దూరు చిన్నరాముడు, కార్యకర్తల సమక్షంలో ప్రచారబేరి గోడ పత్రికలు విడుదల చేశారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించే నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ ఏకపక్షంగా పరిపాలన కొనసాగిస్తున్నాయన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టే సమయం ఆసన్నమైందని ప్రజలందరూ చైతన్య పరిచి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని తెలిపారు.రేపటి నుండి ఈనెల 30వ తేదీ వరకు కోడుమూరు నియోజకవర్గంలోని పట్టణాలు,గ్రామాలలోని సామాన్య ప్రజానీకాన్ని కలిసి కరపత్రాలిచ్చి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడే కమ్యూనిస్టు పార్టీలకు సహకరించాలని కోరారు. హమాలీ సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దికేర రూరల్ : కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరాశకు విధానాలపై ఏప్రిల్ 14 నుండి 30వరకు ప్రచార భేరి బిజెపి మతోన్మాద కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలు తిప్పి కొట్టండి రాజ్యాంగ ప్రజా స్వామిక హక్కులను కాపాడండి ఏపీకి ప్రత్యేక హెూదా విభజన హామీలు పోలవరం నిర్మాణాలపై ద్రోహాన్ని నిరసించండి విశాఖ ఉక్కు అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమించండి అంటూ సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో పాంప్లెంట్ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు వ్యవసాయ శాఖ కార్యదర్శి కోదండ రాముడు శాఖ సెక్రెటరీ మద్దికేర ఆంజనేయులు మండల కార్యదర్శి శ్రీకాంత్ బుడ్డన్న రాజశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

విధుల్లో చేరిన 1998 బ్యాచ్ ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి మండలంలో 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు గురువారం విధుల్లో చేరారని ఎంఈవో అనురాధ తెలిపారు. మండల -వ్యాప్తంగా 1998 డీఎస్సీ 11 మంది అభ్యర్థులు క్వాలిఫై అయితే అందులో 7మంది అర్హత సాధించారన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 7 మంది అభ్యర్థులు వారికి కేటాయించిన పాఠశాలల్లో గురువారం విధుల్లో చేరారు.చాగలమర్రి పట్టణంలో గుంతపాలెం పాఠశాలలో దావుద్,చింతలచెరువు గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి,పట్టణానికి చెందిన హనీఫ్ జ్ఞానాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

గడపగడపకు సంక్షేమాలు అందించిన ఘనత వైసీపీదే

విశాలాంధ్ర - చాగలమర్రి : గడపగడపకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి తెలియజేశారు. నంద్యాల జిల్లా మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని వివరించారు.ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్రెడ్డి, ఉపాధ్యక్షులు ఆశీర్వాదమ్మ, ఎంపీటీసీ సభ్యుడు పత్తినారాయణ, లక్ష్మిరెడ్డి, నరసింహులు, సర్పంచి మహేశ్వరి,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి , నాయకులు శ్రీనివాసులరెడ్డి, వెంకట రామిరెడ్డి,కిరణ్,బాబు, భాస్కర్రెడ్డి, వెంకటయ్య, నరసింహుడు,జగదీశ్వర్ రెడ్డి,వెంకట సుబ్బారెడ్డి, రామగుర్విరెడ్డి,తహసిల్దార్ విజయ్ కుమార్,ఎంపిడీఓ భాగ్యలక్ష్మి,ఎంఈఓ అనురాధ,ఏఈలు జగ్గయ్య,షఫివుల్లా షాజహాన్,ఏఓ రంగనేతాజి,ఈఓఆర్డి నాగేంద్రయ్య,ఏపిఓ నిర్మల,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల పట్ల మేనేజర్ ఆగ్రహం

విశాలాంధ్ర - కోసిగి : స్థానిక ఎస్బిఐ మేనేజర్ ఖాతాదారుల పట్ల

అసభ్యకరంగా మాట్లాడుతూ వేలు, తల వెంట్రుకలు చూపుతూ నన్నేమో చేసుకోలేరు అంటూ ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించాడని ఎస్బిఐ ఖాతాదారులు విలేకరులకు ఫిర్యాదు చేశారు. గురువారం సర్వర్ రావటం లేదు అంటూ ఖాతాదారులు బయటకు వెళ్లాలంటూ హుకుం జారీ చేశాడు. కొంతమంది బ్యాంకు లోపల మరి కొంతమంది బ్యాంకు బయట ఉంటూ, సర్వర్ వస్తే తమ పనులు చేసుకుని వెళ్లిపోవచ్చని దాదాపు గంటల తరబడి వేచి ఉన్నారు. క్యూలో నిలబడిన బ్యాంకు మేనేజర్ సమాధానం చెప్పకుండా ఖాతాదారులపైనే ఆగ్రహం చేయుటం ఏమిటని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ చేతి వేళ్లు చూపుతూ , హావభావాలతో కనీసం మహిళలు అన్న గౌరవం కూడా లేకుండా ప్రవర్తించడం ఏమిటని ఖాతాదారులు ప్రశ్నించారు. ఇక బ్యాంకు విషయానికి వస్తే కనీసం మౌలిక వసతులు కూడా కరువయ్యాయి. అంత పెద్ద ఎస్బిఐ బ్యాంకు లో త్రాగడానికి నీళ్లు టాయిలెట్లు లేక వృద్ధులు విద్యార్థులు మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏమీ లేకుండా సరే సేవలైన బాగా ఉన్నాయంటే ఒక్కరు కూడా సరిగా సమాధానం చెప్పకుండా అసహ్యించుకుంటూ, ఆగ్రహంతో మాట్లాడుతున్నారని ఖాతాదారులు విలేకరులకు ఫిర్యాదు చేశారు. ఖాతాదారుల పట్ల ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించిన బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని, బ్యాంకులో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఖాతాదారులు కోరారు. లేనిపక్షంలో ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజలే బ్యాంకుకు తాళం తీస్తామని హెచ్చరించారు.

విద్యా కానుక వస్తువు కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర - వెల్దుర్తి : ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు

చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మే 15 నాటికి జగనన్న విద్యా కానుక కిట్లు పూర్తిస్థాయిలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కర్నూలు జిల్లా రాష్ట్ర పరిశీలకులు ఆర్ నరసింహ రావు జెకె నాలుగు సీసాల ఆఫీసర్ సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త డాక్టర్ కే వేణుగోపాల్‌లు అన్నారు. గురువారం క్రిష్ణగిరి, వెల్దుర్తి గురకుల పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక వస్తువులను నిల్వ చేయడానికి మండల విద్యాశాఖ అధికారులు గుర్తించామని కేంద్రాలలో భద్రతపరచాలని అన్నారు.

విద్యార్థులను పాఠశాలలో చేర్పించండి

విశాలాంధ్ర - పగిద్యాల : నంద్యాల జిల్లా పగిద్యాల మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న బధిర విద్యార్థులను, (మూగ, చెవుడు,) గల విద్యార్థులు ఎవరైనా ఉంటే శ్రీ వెంకటేశ్వర బధిర తిరుమల, తిరుపతి, అలిపిరి, పాఠశాలల యందు 2023-2024, సంవత్సరమునకు ఒకటవ తరగతి నుండి 9, తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని మండల ఎంఈఓ సుభాన్ ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. కావున మండల ప్రజలకు, తల్లి, తండ్రులకు,ఈ విషయం తెలియపరచి ఎవరైనా విద్యార్థులు ఉంటే,భధిర పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని, వారికి ఉచిత హాస్టల్ వసతి,కలదని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు. 0877-22646, 9490046318.